కథ

# ఆవేదన

''అవివేకులగు తల్లిదండ్రులు తమ బిడ్డలకు ఇట్లు ప్రార్థింప బోధింతరు: 'ప్రభూ నా కొరకు నీవు ఈ సూర్యుని సృజింతివి, ఈ చంద్రుని సృజింతివి...

ఈ పసిపాలకొరకన్నిటిని సృజించుట కంటే భగవంతునికి మరొక పనిలేదు కాబోలును! ఇట్టి అర్థరహిత ప్రలాపములనెన్నడను మీ బిడ్డలకు బోధింపకుడు.

ఇక మరొకమైన మూర్ఖులు కలరు. తాము చంపి తినుటకై జంతువులు (కోళ్ళు, మేకలు...) అన్నియు సృజింపబడినవని, ఈ ప్రపంచం అంతా మన భోగము కొరకే సృష్టింపబడినదనియు వారు మనకు బోధింతురు. ఇది కేవలము మూర్ఖత్వము!

ఇదే రీతిలో, తన కొరకే 'మానవుడు' సృజించబడినాడని, పెద్దపులి ఇట్లు ప్రార్థింపవచ్చు. 'ప్రభూ! నాచే తినబడుటకై వచ్చి, తమ్ముతాము సమర్పించుకొనని ఈ మానవులెంతటి దుర్మార్గులో చూడుము. వీరు నీ శాసనమును ధిక్కరించుచున్నారు...''

ఈ వాదన చదువుతుంటే నాకు విపరీతమైన నవ్వు వచ్చింది. అవును మరి, ఈ రకంగా ఆలోచిస్తే, పులి చెబుతున్న వాదన కూడా కరక్టే కదా!

కర్మయోగంలో స్వామి వివేకానంద చెప్పినట్టుగా వుండే మూర్ఖుల్లో నేను కణ్ణి కాకుండా చేసిన సంఘటన, వారం క్రితం జరిగినది గుర్తొచ్చింది.

★★★

ఉదయం నిద్రలేస్తూనే టేబుల్ మీద అలారం వైపు చూసాను. పావు తక్కువ ఎనిమిది. ఆగస్ట్ పదిహేను కావడంతో ఆఫీస్‌కి సెలవని, తీరిగ్గా తెములుద్దామనుకుని వంటి ఇంట్లోకి నడిచాను. 'టీ' చేసుకుని రెండు కప్పులు తాగితే మైండ్ ఫ్రెష్‌గా అనిపించింది. వీధిలో ఏదో కోలాహలంగా అనిపిస్తే, ముందు గదిలోకొచ్చి, కిటికీలోంచి క్రిందకు చూసాను.

శాంతికి చిహ్నాలయిన కపోతాల్లా, స్కూల్ యూనిఫామ్‌లలో చిన్న పిల్లలు రోడ్డుకి అవతల వైపు ఒక లైన్‌లో వెళ్తూ కనిపించారు.

రోడ్ ప్రక్కన మున్సిపల్ కార్పొరేషన్ వాళ్ళు వేసిన పచ్చని చెట్లు, వాటి క్రింద వరుసగా తెల్లని బట్టల్లో వెళ్తున్న పిల్లలు, వాళ్ళ చిరు పాదాల క్రింద కాషాయం రంగులో ఉన్న కంకర రోడ్డు... ఇవన్నీ కలిసి తిరగబడి ఉన్న జాతీయ పతాకంలా ప్రస్తుతం ఉన్న మన జాతికి ప్రతీకగా కనిపించింది.

అదో ఆహ్లాదకరమైన రమణీయ దృశ్యం!

పిల్లలందరూ ముందుకెళ్ళి వీధి మలుపులో తిరిగిపోయారు. వాళ్ళ కోలాహలం స్థానే, వీధి మొదట్లో ఎవరో కార్యకర్తలు జెండా కర్ర పాతడం, మరేదో బ్యానర్ కట్టడం కోసం చేస్తున్న హడావుడి మొదలయ్యింది.

సిగరెట్ వెలిగించి వాళ్ళని చూస్తూ కూర్చున్నాను. కాస్సేపటికి ఓ జీపు, కారు దుమ్ము రేపుకుంటూ వచ్చి ఆగాయి. మా ఏరియా కౌన్సిలర్, మున్సిపల్ కమీషనర్‌తో కలిసి వచ్చినట్టున్నారు. కార్యకర్తలు నినాదాలు మొదలుపెట్టారు.

జెండా ఎగరేసిన తర్వాత, కమీషనర్ చేతులూపుతూ ప్రసంగించాడు. చివరన మాత్రం జనం కొట్టిన చప్పట్లు వినిపించాయ్. కార్యకర్తలు ఏవో పంచిపెట్టడం మొదలుపెట్టారు. జీపు, కారు వెళ్ళిపోయాయ్. బహుశా మరో జెండా ఎగురవేయడానికి అయ్యుంటుంది!

గాలికి మువ్వన్నెల జెండా రెపరెపలాడుతోంది.

జెండాకర్ర ప్రక్కనే చిన్న పందిరి క్రింద వారానికి మూడురోజులు మాంసం దుకాణం వేస్తుంటాడో ముస్లిం. చాలాసేపటి క్రితం వచ్చినట్టున్నాడు. అక్కడి సందడంతా ముగియడంతో, కూడా తెచ్చిన సరుకును తాళ్ళకు వ్రేలాడదీసాడు. అతడి వ్యాపారం మొదలయ్యింది.

చర్మం తీసిన మేకల కళేబరాలు మెల్లిగా ఊగుతున్నాయి. వాటికి కొంచెం ఎత్తులో స్వాతంత్ర్యం వచ్చిన రోజుని గుర్తుతెచ్చుకోవడానికి ఎగురవేసిన జెండా ఊగుతోంది. ఎందుకో, ఆ దృశ్యం చూసిన నాకు మనసంతా వికారంగా అయిపోయింది.

ఇంతకు ముందు మనసుకెంతో ఆహ్లాదకరంగా అనిపించిన దృశ్యం కనపడటం, వెనువెంటనే దానికి కాంట్రావర్సీగా ఇది జరగడం, నాలో ఓ మార్పుకి కారణమయ్యింది. అది, ఈ రోజునుండే మాంసాహారం తినడం మానేయడం. ఇది కేవలం నా మనః సంతృప్తి కోసం, అంతే!!

★★★

జ్ఞాపకాల్లోంచి బయటపడి, చేతిలో ఉన్న పుస్తకం టేబుల్ మీదపెట్టి, నా నోట్‌బుక్ తెరిచాను. నాకు నచ్చిన కొటేషన్లను, అప్పుడప్పుడు నాకు తట్టిన వాక్యాలను అందులో వ్రాస్తుంటాను.

ఇంతకు ముందు చదివిన 'పులి ప్రహసనం' వ్రాసి, దానిపై ఉన్నదానిని చూసాను. 'ఈ ప్రపంచం కుక్కతోక వంటిది. వేలకొలది సంవత్సరముల నుండి దీనిని సరిచేయుటకు అనేకులు విశ్వప్రయత్నం చేయుచున్నారు. కానీ వారు దీనిని విడిచినంతనే యథాప్రకారం మరల వక్రమైపోవుచున్నది. వక్రమగుటయే దాని స్వభావము'- స్వామి వివేకానంద చెప్పినది నిజమేననిపించింది. దానికి తార్కాణంగానే ఉంది ప్రస్తుత ప్రపంచ స్థితి!

★★★

ఆగస్ట్ 28.

టైమ్ చూసాను. 2:45. టీ త్రాగడానికని, చూస్తున్న ఫైల్ ప్రక్కన పెట్టి, ఆఫీస్ ఎదురుగా ఉన్న హోటల్‌లోకి వెళ్ళాను.

ఆర్డర్ ఇచ్చిన సమోసా తీసుకొచ్చాడు సర్వర్. తింటూ ఎదురుగా ఉన్న టీవీ వైపు దృష్టి సారించాను. 'శాంతి' సీరియల్ అయిపోయి, 'హెడ్స్ అండ్ టైల్స్' మొదలయ్యింది. టీవీ మీడియాను ఉపయోగించుకుని, జనంలో ఉన్న మూర్ఖత్వాన్ని వాళ్ళకే చూపెట్టి, వాళ్ళలో మార్పుకోసం మేనకాగాంధీ చేస్తున్న ప్రయత్నమే ఈ ప్రోగ్రామ్!

ఏదో గోలగా అనిపిస్తే ఆలోచనల్లోంచి బయటపడి చూస్తే, నలుగురు కాలేజి అమ్మాయిలు లోపలకొస్తూ కనిపించారు. అందరి కంటే ముందుగా ఉన్న అమ్మాయి, చేతిలో ఉన్న వ్యానిటీ బ్యాగ్ గిరగిరా తిప్పుతోంది. జూలుతో ఎంతో చూడముచ్చటగా ఉందది. వాళ్ళు నాకు అవతల ప్రక్కనున్న టేబుల్ దగ్గర కూర్చున్నారు. జూలు బ్యాగ్ మీద నుండి దృష్టి మరల్చి టీవీ వైపు చూస్తే...

కుచ్చుటోపీలు ఎలా తయారు చేస్తారో చూపిస్తున్నారు. 'గర్భంతో వున్న గొర్రె చర్మం వీటికి బాగుంటుందని, ప్రసవించకుండానే వాటిని చంపేసి, దాని చర్మంతో ఇవి తయారుచేస్తుంటారు...' అని ఆడియో వస్తుంటే, చిత్రంలో గర్భంతో ఉన్న గొర్రెను, కత్తితో పీక తెగ్గొట్టడం చూపిస్తున్నాడు. రక్తం, ఫౌంటెన్‌లోంచి చిమ్మినట్టుగా వచ్చింది. అక్కడ్నుంచి కోస్తూ, గర్భంలో వున్న (మృత?) శిశువును బయటకు తీసి చర్మం వలిచేయడం ప్రారంభించాడు.

అంతే! నా ప్రక్కన ఉన్న అమ్మాయిలు కెవ్వు

కేకలు వేయడం మొదలుపెట్టా ౦. అప్పటికే ఏదో తినడం మొదలెట్టిన ఒక అ ్మాయి కాబోలు, వాంతి చేసుకోవడానికి వాష్‌బేష వైపు పరుగెత్తింది.

ఈ హంగామాకి హోటల్ యజమాని కంగా రుపడుతూ వచ్చాడు. బ్యాగ్ అ ్మాయి టీవీ ఆఫ్ చేయమని చెప్పటంతో అటు వె ్ళడతను.

'...వి.పి.సింగ్ ఈ విష యం తెల్సినప్ప ట్నుంచి ఇలాంటి కుమ్ములాటోపీ ు పెట్టుకోవడం మానేశా...' టి.వి.కట్టే ఎడంతో హిందీలో వస్తున్న ఆ మాట ఆగిపోయాయి.

నాకు చాలా బాధగా వుంది. ఆ అమ్మాయిలు కేవలం జుగు ప్సతోనూ, ఏహ్యాభావంతోను కేకలు వేసారే తప్ప, 'ఇదే విధం కసాయివాడు చంపేసిన వ ి మాంసాన్నే తింటున్నాం' ఞ్న ఆలోచన వాళ్ళకొచ్చుం డదు.

ఆలోచనలతో తల బ్రద్దలై పోతున్నట్టుగా అనిపించి, 'పర్మి ున్ తీసుకొని ఫ్లాట్‌కి వెళ్ళిపోతే బెటర్' అనుక ి బిల్‌కు సరిపడా డబ్బులిచ్చి బయటకొస్తూ, ఆ అమ్మాయిల వైపు చూసాను. ఇందాక ఎంతో చూ ముచ్చటగా ఉన్న జాలు బ్యాగ్ రక్తసిక్తమైనట్టుగా నిపించింది. తల విదిలించుకుని అక్కడ్నుంచి వ )సాను.

ఫ్లాట్‌వైపు నడుస్తుంటే ఆమ ్య పేపర్లో చదివిన సంఘటన ఒకటి గుర్తొచ్చింది. ఎక్కడో బోనాలు ఉత్సవాలు జరుగుతుంటే (అక్క డ బలులు చాలా ఎక్కువగా ఇస్తుంటారు) దాన్ని ాటింగ్ చేయడా నికి 'హెడ్స్ అండ్ టైల్స్' )ందం వెళ్ళింది. అక్కడి వాళ్ళు, వీళ్ళను తన్ని రంజామానంతా పాడుచేసారు. వాళ్ళంతా భక్తులు

ఏదైనా తప్పుపని చేస్తే 'పాప చుట్టుకుంటుం దనుకునే జనాలు, ఈ రకంగా దేవుడికోసం ఎన్ని జంతువులను 'బలి' ఇచ్చినా పాపం రాదుగానీ 'పుణ్యం' వస్తుందంటారు. ఈ ప్రపంచంలో భగ వంతుని పేరున జరిగినం రక్తపాతం ఏ యుద్ధంలో జరిగి ఉండదేమో!

రూం తాళం తీసి, నా ోట్‌బుక్ తెరిచి రాయడం మొదలుపెట్టాను.

ఆ తరువాతగానీ, నాలో ం చలనం అదుపు లోకి రాలేదు.

ఇలాంటి ఆలోచన్లతో గడు )తుంటే నా మన సంతా ఏదో అసంతృప్తితో నింది ్రుంటుంది. ఏదో ఒకటి చేయాలని ఉంటుంది. కానీ ఏం చేయా లన్నా తెలియని పరిస్థితి. అసలే చేస్తే ఈ జనులు మారతారు. అసలీ 'ఆవేదన' ఎ తమందికి అర్థమ వుతుందో కదా!



''నిన్నటిని చూసి
నాకు బాధ,
ఈ రోజు
గురించి చెప్పలేని
వ్యధ
రేపు ఏమవు
తుందో తెలియదు కదా!''

బుక్‌లో రాసి పడుకున్నాను. పరిష్కారం తెలి యని ఆలోచన్లతో రెండు నెలలు గడిచాయి.

★★★

ఆఫీసు పనిమీద ఒక నెల ముంబాయిలో వుండవల్సి బయల్దేరాను. కంపెనీ వాళ్ళు నాకోసం రూం ఒకటి ఇచ్చారు. ఇంతకు ముందులా ఆలో చన్లు రావడానికి తీరికలేనంత పని ఎదురయ్యింది క్కడ.

ఇక్కడికొచ్చిన ఐదవరోజు సాయంత్రం ఒక ఫైవ్‌స్టార్ హోటల్లో కాన్ఫరెన్స్ ఉందని, దానికెళ్ళ మని కారు ఇచ్చి పంపారు. ముంబాయి వచ్చిన తర వాత ఆఫీసులో నా హోదా పెరిగింది.

కాన్ఫరెన్స్ అయిన తర్వాత అక్కడ భోజనం కానిచ్చి కారు తీసుకుని రూంకి బయల్దేరాను

**యాళ్ళ ఈశ్వర్**

## హలో ఫ్రెండ్

**గాది గోవిందరాజు**
వయసు:26సం.లు, హాబీలు:కవితలు రాయడం, అడ్రస్:గాది గోవింద రాజు, కేరాఫ్ శ్యాంప్రసాద్, ఇం.నెం:2-24, కుమ్మరవీధి, సర్పవరం-533005

**జె.సత్యనారాయణ**
హాబీలు:చిత్రలేఖనం, అడ్రస్:జె.సత్యనారాయణ, ఓబులేనాయుడు బిల్డింగ్స్, ఇం.నెం:5-4ఎ, భైరవనగర్, జె.ఎన్.టి.యు వెనుక, అనంతపూర్-515002

**ఎస్.కె.ఆచార్య**
చదువు:ఎస్.ఎస్.ఎల్.సి, వయసు:59సం.లు, హాబీలు:కలం స్నేహం, అడ్రస్:ఎస్.కె.ఆచార్య, పార్థసారధినగర్, పాలకొల్లు-534260

**పి.రెడ్డిప్రసాద్**
చదువు:డి.ఎం.ఇ, వయసు:23సం.లు, హాబీలు:పుస్తక పఠనం, అడ్రస్:పి.రెడ్డి ప్రసాద్, పళ్లి పాల ఇంట్లు, అంద్రవారిపల్లె, పాకాల మండలం, చిత్తూరు జిల్లా -517112

**డి.స్వామి**
హాబీలు:ఫొటోగ్రఫీ, అడ్రస్:డి.స్వామి, కేరాఫ్ వై.యస్.కుమారి, లక్ష్మీక్లినిక్, కల్యాణా ప్రింటర్స్ రోడ్, కృష్ణలంక, విజయవాడ-13

**కె.ఆనందరావు**
చదువు:ఇంటర్, వయసు:23సం.లు, హాబీలు:కవితలు రాయడం, అడ్రస్:కె.ఆనందరావు, సీబ్రిడ్జ్ మేరిటైం ఏజెన్సీ, సీజీ పశాన్స్, ఫస్ట్‌ఫ్లోర్, హాబ్బవాడ, కారవర్, నార్త్ కర్నాటక-581306

**బి.రాజేందర్**
చదువు:పదవతరగతి, వయసు:19సం.లు, హాబీలు:పుస్తక పఠనం, అడ్రస్:బి.రాజేందర్, బండారి కంపౌండ్, పోస్ట్ బాక్స్ నెం:615, నార్పల్లి, భీవండి-421305

**యం.శ్రావణ్**
చదువు:బియస్సీ, వయసు:22సం.లు, హాబీలు:క్రికెట్, అడ్రస్:యం.శ్రావణ్, స్వాతి స్వీట్స్, న్యూ బస్టాండ్, బోధన్-503185

**యం.సుమంత్**
చదువు:బి.యస్సీ, వయసు:23సం.లు, హాబీలు:[illegible], అడ్రస్:యం.సుమంత్, సన్నాఫ్ లక్ష్మణ్, స్వాతి స్వీట్స్, న్యూ.బస్టాండ్, బోధన్-503185

**అమృత**
చదువు:బి.యస్సీ, వయసు:20సం.లు, హాబీలు:పుస్తక పఠనం, అడ్రస్:అమృత, కేరాఫ్ అమర్‌కుమార్, శ్రీధనలక్ష్మి పి.టి.సెంటర్, ఎవిఎస్‌కాంప్లెక్స్, పాలకొల్లు-534260

**కుమారి**
వయసు:18సం.లు, హాబీలు:కలం స్నేహం, అడ్రస్:కుమారి, కేరాఫ్ అమరనాథ్, పూలపల్లి రోడ్, పాలకొల్లు-534260

**శ్రీరాం ఆనంద్**
వయసు:30సం.లు, హాబీలు:కలం స్నేహం. అడ్రస్:శ్రీరాం ఆనంద్, పోస్ట్ బాక్స్ నెం:40210. హామద్‌టౌన్, బహరైన్, అరేబియన్ గల్ఫ్

**ఎం.రాజా**
వయసు:20సం.లు, హాబీలు:చెస్, అడ్రస్:ఎం.రాజా, ఇం.నెం:20-1-17, పడమరకోట, హనుమకొండ-506006

**డి.శ్రీరామ్**
చదువు:గ్రాడ్యుయేషన్, వయసు:24సం.లు, హాబీలు:డ్రాయింగ్, అడ్రస్:డి.శ్రీరామ్, సన్నాఫ్ షేక్, ఇం.నెం:1-6-83, హనుమాన్‌వాడ, భువనగిరి-508116

**ఎస్.సంతోష్‌కుమార్**
చదువు:బియస్సీ, వయసు:21సం.లు, హాబీలు:చెస్, అడ్రస్:ఎస్.సంతోష్ కుమార్, సన్నాఫ్ రాజయ్య, క్వార్టర్ నెం:ఎస్టీ-2, 2249, ఐటిఐక్షెన్ కాలనీ, గోదావరిఖని, కరీంనగర్-505211

---

రెండు మలుపులు తిరిగి ... సందులోకి రాగానే జెర్క్ ఇచ్చి ఆగిపోయింది. ...కేం చేయాలో తెలీ లేదు. కనీసం మైనర్ రిపేర్ ...డా రాదు. అయినా ఏదోకటి చేద్దామనిపించి బ...నెట్ ఎత్తి కనిపించిన వైర్లన్నీ కదపడంతో హెడ్‌లై...ట్లు ఆరిపోయాయి. అక్కడ మరే లైట్లు లేకపోవ...ంతో చీకటి ఆవరించుకుంది.

ఎవరైనా కనిపిస్తే హెల్ప్ ...డుగుదామని కొంచెం ముందుకెళ్ళాను. అక్కడెవ...రూ సంచరించకపోవడం నాకు ఆశ్చర్యంగా అని...పించింది. ఏదో శబ్దం వినిపిస్తే అటువైపు చూసాను. ...ా ప్రక్కనున్న గోడ, దాని ద్వారంలోకి ఎవరో ఏద...ో మోసుకుని పోతూ కనిపించాడు. 'బహుశా త...లుపు తగలడం వల్ల వచ్చిన శబ్దం నాకు వినిపించి...ంటుంది' అనుకుని ఉత్సుకతతో మెల్లగా లోపలికి ...డిచాను.

కాన్ఫరెన్స్ జరిగిన హో...టల్ వెనుక భాగమే అది! నా ముందు వెళ్ళిన ...్యక్తి ఒక గదిలోకెళ్ళి లోపల లైటు వేసాడు. ఆ ...లుగు పడే చోటు నుండి, చీకట్లో గోడవారగా ...నిలబడి చూసాను. లోపల నుండి తెల్లగా, పొగల వస్తుంది. మొదట అదేమిటో అర్థం కాలేదు. ...రికొంచెం ముందుకెళ్తే, కోల్డ్ స్టోరేజ్ రూంగా పోల్చుకున్నాను.

నల్లగా, ఎత్తుగా, దృఢంగా ఉన్న ఆ గిరజాల జుట్టు వ్యక్తి, తను తీసుకొచ్చిన మూట విప్పి, దానిలో ఉన్నవేవో తీసి అక్కడున్న హుక్స్‌కి తగిలిస్తున్నాడు. అవి తొడ దగ్గర కోసేయబడ్డ మనిషి కాళ్ళు, వాటిని చూడగానే... 'ఒక పదునైన కరవాలం ఒరలోంచి సర్రున బయటికొచ్చి, బలంగా నా గుండె గొంతులోకి దిగిన భావన!'

ఒక్కసారిగా కళ్ళు తిరుగుతున్నట్టుగా అనిపించాయి. వాంతి రాబోయి, చిన్న శబ్దం బయటికొచ్చింది. అతడు నన్ను గమనిస్తాడేమోనని జాగ్రత్తగా బయటకొచ్చేసాను. అక్కడ్నుంచి పరిగెట్టుకుంటూ దూరంగా వచ్చి టాక్సీని పిలిచి, రూంకి చేరుకున్నాను.

తలుపులు తెరిచి, నిస్త్రాణగా మంచంపై వాలిపోయాను. 'సాటి మనిషిని చంపుకు తినేటంతగా మనిషి ది...గ...జా...రి...పో...యా...డు'. అన్న ఆలోచన నా మనసును అతలాకుతలం చేస్తుంది.

అరగంట గడిచిన తర్వాత... ఫోన్ రింగ్ అవ్వడంతో, లిఫ్ట్ చేసాను, ఇక్కడి బ్రాంచ్ మేనేజర్ "కాన్ఫరెన్స్ ఎలా జరిగింది?" అని అడిగాడు.

వాటి వివరాలు చెప్పాను. అంతా అయిన త... వాత 'గుడ్‌నైట్' చెప్పి ఫోన్ పెట్టేయబోతుంటే "రేపు మీరొకసారి ఖండాలా వెళ్ళిరావల్సి వుంటుంది. ఉదయం తొమ్మిదికి ఇంటికొస్తే డిస్కస్ చేస్తాను" అన్నాడతడు.

"కారు పాడయితే హోటల్ వెనుక రోడ్‌లో వదిలేసాను" ఎలాగోలా ఈ ట్రిప్ తప్పించుకోవాలని అన్నాను.

"మరో కారు పంపిస్తాను" అని పెట్టేసాడు.

ఇందాక చూసిన దృశ్యంతో మనసంతా చిరాగ్గా వుంటే, ఇప్పుడు ప్రయాణపువార్త మరింత ఇరిటేటింగ్ కలిగించింది. రేపుదీపావళి, హాలిడే కదా! అనుకున్నాను. కానీ వీల్లేదు, రేపు కారులో 'ఖండాలా' వెళ్ళాలి, తప్పదు!

★★★

తర్వాత ఏమీ రాసిలేకపోవడంతో చదువుతున్న పుస్తకం మూసేసాడు డి.ఎస్.పి. ప్రణీత్ చోప్రా!

అతడి భార్యది ఆంధ్రా, 'శ్రీనాథ్' ఆమె అభిమాన రచయిత.

'అతను చెప్పాల్సిన విషయాన్ని పొయెటిక్...

బాగా చెబుతాడు' అని భర్తతో చాలాసార్లు చెప్ప డమే కాకుండా, భర్తకు తెలుగు ...ర్పి శ్రీనాథ్ నవల్స్ అన్నీ చదివించింది. తర్వాత చో్ప్రా కూడా అతడి అభిమాని అయ్యాడు.

'శ్రీనాథ్ ఎంత డబ్బు ఉన్నా ...ముభావంగా, ఈ లోకంలో తనకెవ్వరూ లేనట్టుగా ఒంటరిగా గడుపు తుంటాడు. అసలు అతణ్ని చ...సి ఎవరూ గొప్ప రచయిత అని అనుకోరు' అని ...పత్రికలో ప్రచు రించారు. ఈమధ్య కమర్షి...లగా రాయడం తగ్గించి, 'అంతర్మథనం' అని ...ానవ సంబంధాల మధ్య విశ్లేషణను ఇస్తూ ఒక న...రాసాడు. దానికి చాలా మంచిపేరు వచ్చింది.

ఆ శ్రీనాథ్, నిన్న... బొ...ంబాయి నుండి ఖండాలా వెళ్ళే ఘాట్‌రోడ్డులో కారు స్లిప్ అయ్యి యాక్సిడెంట్లో మరణించాడు.

చోప్రా భార్య చాలా బాధప...ంది.

"అది యాక్సిడెంటో, హ...త్యో ఓసారి స్పాట్ కెళ్లి చూడండి" అంది భర్తతో. ...మెకి అటువంటి అనుమానం రావడం అతడికి ఆశ్చర్యం కలిగిం చింది.

'అభిమానం ఉన్న చోట ...నుమానం తప్ప కుండా ఉంటుంది' ఏదో నవ...లో శ్రీనాథ్ రాసిన వాక్యం గుర్తొచ్చి "సరే" అ... చెప్పి స్పాట్‌కి వెళ్ళాడు.

ఘాట్‌రోడ్డు ప్రక్కన పల్లం...కి మెల్లగా దిగివె ళ్ళాడు చోప్రా. డెడ్‌బాడీని ని...న్న సాయంత్రమే హాస్పిటల్‌కి (మార్చురీ) తీసుక...పోయారు. కారు ముందు భాగం తుక్కు తుక్కు అయిపోయింది. వెనుకవైపు బాగానే ఉంది.

'ఏమీ ఉండదని తెలిసినా, ఎ...దుకో తన భార్య అనుమానం వెలిబుచ్చడంతో ...వాల్సి వచ్చింది' అనుకుంటూ ముందుకెళ్ళబో...తుంటే, డిక్కీ డోర్ మీద ఎవరివో చేతిముద్ర...లు కనిపించాయి. దగ్గరకెళ్ళి మరింత పరీక్షగా చూ...... రోడ్‌ప్రక్కన మట్టిలో పెట్టిన చేత్తో కారుని ...ోస్తే పడినట్టుగా అనిపించాయి.

వెంటనే వైర్‌లెస్ ద్వారా ఫింగ...ర్‌ప్రింట్ ఎక్స్‌పర్ట్‌ని పిలిపించి, వాటిని ఫొటో తీయించి, "అర్జంట్‌గా చే...యాలి" ఆర్డర్ వేసాడు.

'క్లీన్ యాక్సిడెంట్ అనుక...ుంటున్న ఈ కేసులో ఏదో మెలిక ఉంద...ి' అను కుని, ఫింగర్‌ప్రింట్స్ వచ్చిన ...ర్వాత, కంప్యూటర్ విభాగానికెళ్ళాడ... నగ రంలో ఉన్న నేరస్థులందరి వి...రాలన్నీ ఫీడ్ చేసున్న కంప్యూటర్‌లో ఫి...ంగర్‌ప్రిం ట్స్‌ని వెరిఫై చేసాడు.

కాసేపటికి... 'ఇది ఈ వ్యక్తి ...చెంది నది' అని ఓ ఫొటో, అతడి ...రాలు చూ...పెట్టింది కంప్యూటర్ స్క్రీన్.

...అది చూడగానే, ఏ.సి.లో కూర్చున్నా, ఎం...దుకో అతడి శరీరం చెమటతో తడిసిపో యింది. 'తన భార్య అనుమానం నిజమే, ఇది ఖచ్చితంగా హ...త్యే!' అనుకుని శ్రీనాథ్ రూం తాళం సంపాదించి అక్కడికి బయల్దేరాడు.

...రూంలో అన్నీ శ్రద్ధగా గమనించాడు చోప్రా. ఎక్కడా, ఎటువంటి ఆధారం కనిపించలేదు. టేబుల్‌పైనున్న ఓ బౌండ్‌బుక్ చేతిలోకి తీసుకు న్నాడు. దానిమీద స్కెచ్‌తో "ఆవేదన" అని రాసి ఉంది. 'క్రొత్త నవల స్క్రిప్ట్ ఏమో' అనుకుని తెరి చాడు.

"అంతర్మథనం, నా మనసులో ఉన్న అశాం తిని అక్షరరూపంలో పెట్టిన నవల. ఇప్పుడు ఈ 'ఆవేదన'... నేడు ప్రపంచంలో జరుగుతున్న 'జీవ హింస' గురించి చెప్పే పుస్తకం. కొద్దిమంది ఈ విషయం గురించి బోధిస్తున్నా, ఎవరూ దీని గురించి పట్టించుకోకపోవడం చాలా బాధగా వుంది.

ఇన్నాళ్ళూ ప్రేమ, శృంగారం, డబ్బు...లపై ట్రిక్స్ ప్లే చేసి నవల్స్ రాసే నాకు 'అంతర్మథనం' ఒక బ్రేక్ అయితే... ఈ 'ఆవేదన' నా మనసులో జరిగే సంచలనానికి అద్దం అని చెబుతున్నాను.

- ఎవరైతే దీన్ని చదివి మార్పుకోసం ప్రయత్ని స్తారో వారికిది అంకితం.

శ్రీ...

శ్రీనాథ్

22.8.96"

...ులకి 'ముందుమాట' ముందుగానే రాసుకు న్నాడేంటి? అనుకుని పేజీ తిరగేసి చదవడం ప్రారం భించాడు చోప్రా.

"అవివేకులగు తల్లిదండ్రులు..." ఏడు పేజీల మాత్రమే రాసి ఉన్న ఆ స్క్రిప్ట్ చదివిన తరువాత చోప్రాకి ఓ విషయం అర్థమయ్యింది.

కంప్యూటర్ చూపించిన ఫొటో, శ్రీనాథ్ చివ రిపేజీలో వర్ణించిన వ్యక్తి ఒక్కరే! ఇస్మాయిల్!! ముంబాయిలో మాఫియా లీడర్‌కు కుడిభుజం!

'అంటే శ్రీనాథ్‌ని ఆరోజు ఇస్మాయిల్ గమ నించే ఉంటాడు. బయట ఆగిపోయి ఉన్న కారు, అతడి వివరాలు అందించే ఉంటుంది. ఆ కంపెనీ మేనేజర్‌కి ఫోన్ చేస్తే అతడెక్కడ ఉంటుంది చెప్పి, ఆ రూంలో మర్డర్ అయితే తమకు తలనెప్పి అని ఖండాలా ప్రోగ్రామ్ ఫిక్స్ చేసి ఉంటాడా మేనేజర్. అవును మరి, ఇవతల ఫోన్ చేసిందెవరూ... మాఫియా కదా! అంతే, దారిలో వాళ్ళు తమ పని ఫినిష్ చేసేసుకుని ఉంటారు' తన ఊహలు కరెక్టో కాదో తెల్సుకోవడానికి అక్కడ్నుంచే ఫోన్ చేసాడు చోప్రా.

"హలో! డి.ఎస్.పి. సాబ్, నమస్తే. ఎంతవ రకూ వచ్చింది ఇన్వెస్టిగేషన్" అవతల ఫోన్ ఎత్తిన వ్యక్తి బొంగురు గొంతుతో హిందీలో అడగ్గానే, ఫ్రిజ్‌లో పెట్టినట్టుగా శరీరం అంతా చల్లబడిపో యిందతడికి.

'ఎవరికీ తెలియకుండా తను చేయాలనుకు న్నది అతడికి తెల్సిపోయింది. అందుకే అతడు నెంబర్‌వన్ డాన్ అయ్యాడు' అనుకుని గొంతు సరి చేసుకుని "ఇక్కడ కొన్ని క్లూస్ ఉన్నాయి మీకు మంచిది కాదు" అన్నాడు.

అవతల వ్యక్తి జుట్టు మన చేతిలో ఉన్నప్పుడు ఎంతో కొంత గుంజాలన్నది అతడి ప్రయత్నం. అందులో భాగంగానే ఓ రాయి విసిరాడు. అది వెళ్ళి తగిలింది.

"సరే, రాత్రికి వచ్చి నీక్కావాల్సింది పట్టు కెళ్ళు. అక్కడేమీ లేకుండా మసి చేసెయ్" బెదిరిం పులా ఉంది అతడు చెప్పిన పద్ధతి.

'తన భార్యకొచ్చిన అనుమానం ఖరీదు చాలా విలువైనది. ఎన్నాళ్ళు నిజాయితీగా ఉద్యోగం చేస్తే అధిక మొత్తంలో డబ్బు సంపాదించగలను, చాలా కష్టం' అనుకొని ఓ నిర్ణయానికొచ్చి "సరే" అని ఫోన్ పెట్టేసాడు.

టైమ్ చూస్తే 5:45 అయింది.

ఎవరో, ఎక్కడో నిన్న దీపావళి గుర్తుగా టపాకా యలు పేలుస్తున్నారు. చోప్రా జేబు లోంచి గ్యాస్ లైటర్ తీసి 'ఆవేదన' బుక్‌కి నిప్పు అంటించాడు. మెల్లగా నీలి రంగులోంచి, ఎరుపు రంగు లోకి మారిందా మంట.

ఆ సమయంలో చోప్రాకి శ్రీనాథ్‌పై వుండే అభిమానం గుర్తు రాలేదు. కేవలం రాబోయే డబ్బు గుర్తొచ్చింది. శ్రీనాథ్ మాటల్లో చెప్పాలంటే, 'చోప్రాకి జీవించడం కంటే బ్రతకడం ముఖ్యం, అదీ ఏ మార్గంలోనైనా సరే!'

*

